RNI NO. TELTEL2010/34557
www.deshatimes.in
# దేశ టైమ్స్ DESHA TIMES
తెలుగు దిన పత్రిక
నిజం.. నిర్భయం.. నిరంతరం

దేశ టైమ్స్
DESHA TIMES
16 సంవత్సరాలుగా వెలువడుతున్న "దేశ టైమ్స్" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాలు, మరియు మండలాల వారీగా విలేకరులు కావలెను..
సెల్ నెంబర్: 9849758280

నల్గొండ | ఆగస్టు 31 సోమవారం 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : సయ్యద్ పాష
NALGONDA | MONDAY AUGUST 31 2026 | VOL:16 | ISSUE: 207 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:SAYED PASHA

# ప్రజాపాలనకు వెయ్యి రోజులు!

1000 రోజులు

## సంక్షేమం.. అభివృద్ధి.. పెట్టుబడులే ప్రాధాన్యంగా రేవంత్ సర్కారు

1. రైతు సంక్షేమానికి రూ.1.68 లక్షల కోట్లు
2. మహిళలకు ఉచిత ప్రయాణంతో రూ.11 వేల కోట్ల ఆదా
3. 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
4. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు
5. పేదల కోసం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడంతోపాటు సంక్షేమం, సామాజిక న్యాయం, వ్యవసాయం, మహిళా సాధికారత, విద్య, వైద్యం, ఉద్యోగ కల్పన, పెట్టుబడులు, మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు వెల్లడించింది. వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతికి సంబంధించిన గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది.

**రైతు సంక్షేమానికి రూ. 1.68 లక్షల కోట్లు**

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల సంక్షేమం కోసం రూ. 1.68 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీతో 25 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం కల్పించినట్లు పేర్కొంది. రైతు భరోసా కింద రూ. 36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయం అందించింది. సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించడంతోపాటు గత యాసంగిలో 81.12 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించింది.

**మహిళలకు మహాలక్ష్మి.. గృహజ్యోతి**

మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు 335 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలు చేసినట్లు

(మిగతా 2వ పేజీలో..)

## భారతీయులకు ఉజ్బెకిస్థాన్ గుడ్ న్యూస్.. 30 రోజుల వీసా ఫ్రీ ప్రయాణం

**పర్యాటకం, వాణిజ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఉజ్బెకిస్థాన్ నిర్ణయం**

**గతేడాది తొలిసారి 1 బిలియన్ డాలర్లు దాటిన ద్వైపాక్షిక వాణిజ్యం**

**భారత్ తమకు నమ్మకమైన భాగస్వామి అని చెప్పిన ఆ దేశ అధ్యక్షుడు**

**ప్రధాని మోదీ తాష్కెంట్ పర్యటనలో వెలువడిన ఈ కీలక ప్రకటన**

భారత పౌరులకు ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. భారతీయులకు 30 రోజుల పాటు వీసా రహిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటించింది. ఇరు దేశాల మధ్య పర్యాటకం, వ్యాపార సంబంధాలు, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీతో ఆ దేశ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ జరిపిన ఉన్నత స్థాయి చర్చల అనంతరం ఈ ప్రకటన



## నేడే వెలిగొండకు కృష్ణమ్మ పరుగులు.. దశాబ్దాల కలను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

**నేడే వెలిగొండ ఫేజ్-1 ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**

**నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాల విడుదల**

**మూడు దశాబ్దాల కరువు ప్రాంత రైతుల కల సాకారం**



**సాగు, తాగునీటితో పాటు ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం**

**నిర్వాసితులకు వేగంగా పరిహారం అందించిన కూటమి ప్రభుత్వం**

మార్కాపురం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల

(మిగతా 2వ పేజీలో..)

## వికారాబాద్ రైల్వే పనులను పరిశీలించిన కేంద్రమంత్రికిషన్ రెడ్డి

వికారాబాద్ జిల్లా:ఆగస్టు30

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమృత్ భారత్ లో భాగంగా రూ"27 కోట్లతో స్టేషన్లో చేపట్టిన వివిధ పనులను పరిశీలించి పనుల పురోగతిపై రైల్వే అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులను నాణ్యతా ప్రమాణాల తో, నిర్ణీత సమయం లో పూర్తి చేయాలని

(మిగతా 2వ పేజీలో..)




## బిజెపి గూటికి కొండ సురేఖ ?

,హైదరాబాద్:ఆగస్టు 30

తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పోరుకు తెరలేస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలు, ముఠా తగదాలను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మక అడుగులు వేస్తున్న ట్లు తెలుస్తుంది, ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్న కొండ సురేఖ,గతంలో బీఆర్ఎస్ శ్రేణులతో తీవ్రస్థాయిలో శత్రుత్వం పెంచుకొని ఆ పార్టీని వీడి రావడం బిఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేయడం తో తిరిగి కెసిఆర్ గూటికి వెళ్లే పరిస్థితి లేదు, ఆ తలుపులు పూర్తిగా మూసుకుపో యాయి ఇక మిగిలిన ఒకే ఒక ప్రధాన జాతీయ పార్టీ బిజెపి, ప్రస్తుత రాజ కీయ సమీకరణల్లో కొండ సురేఖకు బీజేపీ పార్టీ



తెలుగు దినపత్రిక
దేశటైమ్స్
సత్యం కోసం .... సమాజం కోసం

## వికారాబాద్ రైల్వే పనులను పరిశీలించిన కేంద్రమంత్రికిషన్ రెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)**

సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ తో పాటు తెలంగాణ లోనే 42 రైల్వే స్టేషన్ లు ఏకకాలంలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో కవచ్ టెక్నాలజీ ద్వారా ప్రమాదాల నివారణ కు దోహదపడుతుం దన్నారు. బుల్లెట్ ట్రైన్ మన తెలంగాణకు వస్తే దేశంలోనే ప్రథమ స్థానంలో తెలంగాణ నిలుస్తుందన్నారు. బుల్లెట్ ట్రైన్ నడవడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా నివారించవ చ్చ అన్నారు. గతంలో రైళ్లు ఎక్కితే ముక్కు మూసుకొని ప్రయాణం చేయవల సిన పరిస్థితి ఉండే దని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ ప్రభుత్వం హయాం లో రైల్వే శాఖలో పరిస్థితులు పూర్తిగా మారిపోయా యని తెలిపారు. రైళ్లలో పరిశుభ్రతను పాటిస్తున్నామని అన్నారు. ప్రయాణికులకు మరిన్ని మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణలో రైల్వే రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

## బిజెపి గూటికి కొండ సురేఖ ?

**(మొదటి పేజీ తరువాయి)**

వైపు చూడక తప్పని పరిస్థితి నెలకొంది, ప్రస్తుతం వరంగల్ జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న మంత్రి కొండా సురేఖ చుట్టూ రాజకీయాలు వేగంగా మారుతు న్నాయి. ఒకవేళ కాంగ్రెస్ అధిష్టానం సురేఖపై క్రమశిక్షణా వేటు వేస్తే, ఆమెను తమ గూటికి చేర్చుకో వాలని కమలం నాయకత్వం గుట్టు చప్పుడు కాకుండా చక్రం తిప్పుతున్నట్లు సమాచారం.పీసీసీ క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా మంత్రి కొండా సురేఖ ను కేబినెట్ నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు జోరందుకున్నాయి. ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్న బీజేపీ అగ్రనాయకత్వం, ఆమెకు ఆహ్వానం పలికేందుకు సిద్ధమై నట్లు సమాచారం. ఢిల్లీ బీజేపీ పెద్దలతో మంచి సంబంధాలు న్న తెలంగాణకు చెందిన ఒక ముగ్గురు ఎంపీల్లో ఒకరు ఇప్ప టికే కొండా మురళితో రహస్యంగా సంప్రదిం పులు జరుపుతున్నా రనే ప్రచారం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. సెప్టెంబరు 3 లేదా 4వ తేదీల్లో కాంగ్రెస్ అధిష్టానం కొండా సురేఖపై తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశముంది. ఒకవేళ సురేఖపై వేటు పడితే... కొండా ఫ్యామిలీ కాంగ్రెస్‌లో నే కొనసాగుతుందా? లేక కమలం తీర్థం పుచ్చుకుని హస్తం పార్టీకి షాక్ ఇస్తుందా? అనేది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠగా మారింది. తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో బీజేపీకి బలమైన పునాదులు ఉన్నాయి. గడిచిన ఎన్నికల్లో ఈ ప్రాంతా ల నుంచే ముగ్గురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు విజయం సాధించారు. అయితే, ఒకప్పుడు హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో బీజేపీకి మంచి ఆదరణ ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత సరైన మాస్ లీడర్ లేకపోవడంతో ఆ జిల్లాలో పార్టీ గ్రాఫ్ పడిపోయింది. ఇప్పుడు కొండా దంపతుల రూపంలో ఒక బలమైన మాస్ లీడర్‌షిప్‌ను తమ వైపు తిప్పుకోవడం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తిరిగి జెండా పాతాలని బీజేపీ భావిస్తోంది.

## భారతీయులకు ఉజ్బెకిస్థాన్ గుడ్ న్యూస్.. 30 రోజుల వీసా ఫ్రీ ప్రయాణం

**(మొదటి పేజీ తరువాయి)**

వెలువడింది.ప్రధాని మోదీతో భేటీ సందర్భంగా మిర్జియోయెవ్ మాట్లాడుతూ.. భారత్ తమకు 'నమ్మకమైన వ్యూహాత్మక భాగస్వామి' అని అభివర్ణించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలు వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపారు. "గతేడాది తొలిసారిగా మన ద్వైపాక్షిక వాణిజ్యం 1 బిలియన్ డాలర్ల మార్కును దాటింది. గత కొన్నేళ్లుగా ఇరు దేశాల సంయుక్త సంస్థల సంఖ్య ఏడు రెట్లు పెరిగింది. ప్రస్తుతం భారత్, ఉజ్బెకిస్థాన్ మధ్య వారానికి 14 ప్రత్యక్ష విమాన సర్వీసులు నడుస్తున్నాయి" అని ఆయన వివరించారు.ఈ వీసా ఫ్రీ నిర్ణయంతో భారత పర్యాటకులు, వ్యాపారులకు ప్రయాణం మరింత సులభతరం కానుంది. కేవలం రాజకీయ, దౌత్యపరమైన సంబంధాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక బంధాన్ని కూడా పటిష్ఠం చేసుకోవాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. తాష్కెంట్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి సెంటర్ ఫర్ ఇండియన్ కల్చర్, మహాత్మా గాంధీ సెంటర్ ఫర్ ఇండియన్ స్టడీస్ వంటి సంస్థలు సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి దోహదపడుతున్నాయని మిర్జియోయెవ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఉజ్బెకిస్థాన్‌లో యోగాకు విశేష ఆదరణ లభిస్తోందని, 2018లోనే ప్రత్యేకంగా యోగా ఫెడరేషన్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఉజ్బెకిస్థాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత 1992 మార్చి 18న భారత్‌తో దౌత్య సంబంధాలు ప్రారంభమయ్యాయి. 2011లో ఈ బంధం వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది. ప్రధాని మోదీ 2015 తర్వాత ఉజ్బెకిస్థాన్‌లో పూర్తిస్థాయి ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. తన పర్యటన ముగించుకున్న అనంతరం మోదీ, కిర్గిజ్ అధ్యక్షుడు సాదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు 26వ షాంఘై సహకార సంస్థ (రాజూ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బిష్కెక్‌కు చేరుకున్నారు.

# ప్రజాపాలనకు వెయ్యి రోజులు!

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రభుత్వం తెలిపింది. దీంతో మహిళలకు దాదాపు రూ.11 వేల కోట్ల మేర ఆదా అయినట్లు పేర్కొంది. గృహజ్యోతి పథకం ద్వారా 53 లక్షలకుపైగా కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు వెల్లడించింది. 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు తెలిపింది.మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలు అందించడంతోపాటు రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ కల్పించినట్లు ప్రభుత్వం పేర్కొంది. మహిళా సంఘాలకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపింది.

**పేదల సంక్షేమానికి ప్రాధాన్యం**

పేదలకు 15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 3.38 కోట్ల మందికిపైగా ఆహార భద్రత కల్పిస్తున్నట్లు తెలిపింది. సొంతింటి కలను సాకారం చేసేందుకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొంది. అర్హత కలిగిన కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపింది.2.25 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా 43 లక్షలకుపైగా లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్లు అందుతున్నాయని ప్రభుత్వం వెల్లడించింది.

**విద్య.. ఉద్యోగాలపై దృష్టి**

ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటివరకు 105 పాఠశాలలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపింది. విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం అందించేందుకు రూ.720 కోట్లు కేటాయించినట్లు పేర్కొంది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.1,000 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

**ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు**

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు ప్రభుత్వం వెల్లడించింది. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో 2 వేల పడకల కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపట్టింది. హైదరాబాద్ నలుదిక్కుల్లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుతోపాటు తొమ్మిది కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రత్యేక విభాగాన్ని, ఆహార కల్తీ నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది.

**పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానం**

టీజీ-ఐపాస్ ద్వారా రూ.1.29 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించింది. టీజీఐఐసీ భూముల్లో రూ.92,281 కోట్ల పెట్టుబడులతో 78 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలకు మార్గం ఏర్పడిందని పేర్కొంది. హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల సంఖ్య 355కు పైగా ఉందని, 2026లో మరో 40 సంస్థలు నగరాన్ని తమ కేంద్రాలుగా ఎంచుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 2025-26లో రాష్ట్ర ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయని, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాల సంఖ్య 12.14 లక్షలకు పెరిగిందని వెల్లడించింది.

**భవిష్యత్ తెలంగాణకు భారీ ప్రాజెక్టులు**

రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ తదితర ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రాన్ని పెట్టుబడులకు, పరిశ్రమలకు, సాంకేతిక రంగానికి ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొంది. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది.

## నేడే వెలిగొండకు కృష్ణమ్మ పరుగులు.. దశాబ్దాల కలను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

**(మొదటి పేజీ తరువాయి)**

నిరీక్షణకు తెరపడనుంది. కరువు నేల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం లిఖిస్తూ, వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు జాతికి అంకితం చేయనున్నారు. తన చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఈ ప్రాజెక్టును, తానే ప్రారంభించే అరుదైన అవకాశం చంద్రబాబుకు దక్కింది. లక్షలాది మంది రైతుల సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమంతో పశ్చిమ ప్రకాశం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి కృష్ణా జలాలను తరలించే ఈ బృహత్తర ఘట్టానికి సర్వం సిద్ధమైంది. ఫీడర్ కెనాల్ గేట్లను ఎత్తి, 10.7 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమల సాగర్ రిజర్వాయర్‌లోకి ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేయనున్నారు. పోలవరం ప్రాజెక్టు తరహాలోనే వెలిగొండపై ప్రత్యేక దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం, గడిచిన రెండేళ్లలోనే ఈ ప్రాజెక్టు కోసం రూ.2,400 కోట్లకు పైగా ఖర్చు చేసింది. దీంతో కలగా మిగిలిపోతుందనుకున్న ప్రాజెక్టు ఇప్పుడు కళ్లముందు సాక్షాత్కరించింది. ఈ ప్రాజెక్టు పూర్తికావడంతో ప్రకాశం, మార్కాపురం జిల్లాల రైతాంగానికి సాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను పట్టిపీడిస్తున్న తీవ్రమైన ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించే కార్యక్రమానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. కృష్ణమ్మ రాకతో కరవు నేలలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్వాసితులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. కేవలం మూడు విడతల్లోనే 6,206 కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారాన్ని వేగంగా అందించింది. అదనంగా మరో రూ.169 కోట్లను కూడా ప్రకటించింది. 2019 తర్వాత 18 ఏళ్లు నిండిన యువతకు రూ.2 లక్షల చొప్పున పరిహారం, 4,933 పశువులకు 30 రోజుల పాటు దాణా, 10 వేల కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేస్తున్నారు. నిర్వాసిత మహిళలను గౌరవించేలా చీర, పసుపు, కుంకుమ అందించాలన్న సీఎం ఆదేశాలతో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ చారిత్రక ఘట్టాన్ని 'వెలిగొండ పండుగ'గా జరుపుకునేందుకు ప్రతి గ్రామం కళకళలాడుతోంది.

## హైదరాబాద్‌లో భారీ భూ కుంభకోణం

**హైదరాబాద్**

హైదరాబాద్‌లోని అజామాబాద్ పారిశ్రామిక వాడలో గల రూ.500 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించే యత్నాన్ని విరమించుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఆధీనంలో ఉన్న భూమిని సదరు సంస్థకు కాకుండా ఇతరులకు అప్పనంగా ధారాదత్తం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. బహిరంగ మార్కెట్లో వందల కోట్ల విలువ గల భూమిని కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుయాయులకు తక్కువ ధరకు అప్పగించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వెనక్కితీసుకోవాలన్నారు. మూడు దశాబ్దాలుగా ఆయిల్‌ఫెడ్ ఆధీనంలో 3 ఎకరాల 23 గుంటల భూమి ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన రూ.87 కోట్లు చెల్లించడానికి సొంత ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉన్నా, వారిని కాదని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించడం వెనుక దాగిన కుట్రను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ సర్కార్ రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయిందని విమర్శించారు. 1987లోనే సుప్రీంకోర్టు ప్రయివేట్ సంస్థకు మొట్టికాయలు వేసి ప్రభుత్వానిదే హక్కు అని తేల్చినా కమీషన్ల కోసం కాంగ్రెస్ నేతలు తీర్పులనే తుంగలో తొక్కారని లేఖలో పేర్కొన్నారు. ఒక్క అజామాబాద్ అనే కాకుండా కోకాపేట, రాయదుర్గం, గచ్చిబౌలిలోనూ కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ దందా నడిపిస్తోందని ఆరోపించారు. స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా ఆస్తులు అమ్ముకుంటూ పోతే భవిష్యత్‌లో గుడికి, బడికి, చివరికి స్మశానానికి కూడా రాష్ట్రంలో స్థలం మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి ఈ అక్రమ కేటాయింపును రద్దు చేసి, ఆ భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సొత్తును ప్రయివేట్ వ్యక్తులకు దోచిపెడితే బీఆర్‌ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.



# జర్నలిస్ట్ సత్యానందం కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం







**పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన భాగం రాధాకృష్ణ**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 30 (దేశ టైమ్స్):**

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన విజన్ ఆంధ్ర దినపత్రిక విలేకరి మందా సత్యానందం ఆగస్టు 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు భాగం సేవా ఫౌండేషన్ ముందుకు వచ్చింది.స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి ద్వారా సత్యానందం కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ భాగం రాకేష్, భాగం సేవా ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఇందులో భాగంగా ఆదివారం ఆయన తండ్రి భాగం రాధాకృష్ణ సత్యానందం కుటుంబాన్ని పరామర్శించారు. సత్యానందం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ, సత్యానందం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సత్యానందం కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఆయన పిల్లల చదువులకు అవసరమైన పుస్తకాలు, విద్యకు సంబంధించిన ఖర్చులను ఫౌండేషన్ తరఫున భరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కుటుంబానికి భవిష్యత్తులో ఎలాంటి సమస్య ఎదురైనా తమను సంప్రదిస్తే తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.విలేకరి కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న భాగం సేవా ఫౌండేషన్ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ రాథోడ్, బడే, రామిశెట్టి రవి, గ్రామ సర్పంచ్ మందా కరుణ తదితరులు పాల్గొన్నారు.

# లింగరాజుపల్లిలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు







**వలిగొండ, ఆగస్టు 30 (దేశ టైమ్స్):**

మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో ఊర బోనాల పండుగను గ్రామస్తులు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకుని బొడ్రాయి వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో బోనాలను ముత్యాలమ్మ, మారమ్మ తల్లుల ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు.అనంతరం అమ్మవార్లకు బోనాలను నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఊరేగింపులో మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడిగె లింగస్వామి, ఉపసర్పంచ్ బుంగమట్ల జయ పాండు, మాజీ ఎంపీటీసీ సాయిలు మారమ్మ, మాజీ సర్పంచులు గంధమల్ల దానయ్య, బొడిగె మైసయ్య బొడ్డుపల్లి ఉమా కృష్ణ గంధమల్లగోపాలు, బొడిగే ఆనంద్, నీళ్ల శ్రీనివాసు, గంగదారి ఆశయ, గంగదారి భాషయ్య, బొడిగె నరసింహ, గంధమల్ల నరసింహ, గంగదారి నరసింహ, మునుకుంట్ల రమేష్ బాలగోని నరసింహ, బొంగు నరసింహ గోలనుకొండ శ్రీను రాచమల్ల విజయ్ వార్డు సభ్యులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు

# బీర్ శెట్టి గూడెం సంతకు మహర్దశ!

**వార్డు మెంబర్ సేవకు గ్రామస్తుల ఫిదా**

**ప్రజా సేవలో ఆదర్శంగా నిలుస్తున్న యువ నాయకుడు**

**సొంత ఖర్చులతో డోజర్ తో సంత ప్రాంగణం క్లీన్**

**దేశ టైమ్స్ - దంతాలపల్లి,ఆగస్టు 30:**

దంతాలపల్లి మండలంలోని బీర్ శెట్టి గూడెం గ్రామంలో ఒక యువ వార్డు సభ్యుడు చేసిన సేవా కార్యక్రమం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో ప్రతి శుక్రవారం వారపు సంత ఎంతో సందడిగా జరుగుతుంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది రైతులు, చిరు వ్యాపారులు, ప్రజలు ఈ సంతకు వస్తుంటారు. అయితే గత కొంతకాలంగా సంత జరిగే ప్రదేశంలో గడ్డి, పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు విపరీతంగా పెరిగిపోవడంతో సంతకు వచ్చే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ విషయాన్ని గమనించిన మొదటి వార్డు మెంబర్ నెలకుర్తి శృతి శ్రీకాంత్ రెడ్డి వెంటనే స్పందించారు. ఎవరి సహాయం కోసం ఎదురు చూడకుండా తన సొంత ఖర్చులతో డోజర్ (ట్రాక్టర్) ను రప్పించి సంత ప్రాంగణం మొత్తాన్ని శుభ్రం చేయించారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, రోడ్డును చదును చేయించారు. డోజర్ తో శుభ్రం కాని ప్రదేశాల్లో కలుపు మందును స్ప్రే చేయించి పూర్తిస్థాయిలో పరిశుభ్రం చేసేందుకు చర్యలు చేపట్టారు.ప్రయాణికులకు, చిరు వ్యాపారులకు, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ పరిశుభ్రత కార్యక్రమం చేపట్టాను. గ్రామ అభివృద్ధే నా లక్ష్యం అని వార్డు మెంబర్ శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.యువ నాయకుడు చేసిన ఈ సేవా కార్యక్రమంపై గ్రామస్తులు, చిరు వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధి అంటే ఇలా ఉండాలని, తన వార్డు పట్ల బాధ్యతగా వ్యవహరిస్తున్న శ్రీకాంత్ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు.





## ఆలయ కమిటీ ఛైర్మెన్ గా కృష్ణ

**వలిగొండ, ఆగస్టు 30 (దేశ టైమ్స్):**




మండలంలోని గోల్నేపెల్లి గల శ్రీశ్రీశ్రీ భద్రావతి దేవి అమ్మవారి ఆలయ నూతన కమిటి అధ్యక్షునిగా చలమల్లు కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు మిర్యాల శ్రీహరి, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు తాటి రమేష్, మిర్యాల గౌరయ్య, ఈదునూరి లక్ష్మయ్య, జిల్లా చంద్రయ్య, మిర్యాల గోవర్ధన్, మిర్యాల విజయ్, అందె వేణు, మేన రఘుపతి, మిర్యాల రాజు, పాపని లింగస్వామి, గడ్డం రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఘనంగా బోనాలు



**వలిగొండ, ఆగస్టు 30 (దేశ టైమ్స్):**




మండల కేంద్రంలో బోనాల పండుగను వివిధ కులాల ప్రజలు, మహిళలు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తరలివెళ్లారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల వేషాలతో బోనాల ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా ముదిరాజులు పెద్దమ్మకు, గొల్ల, కురుమలు బీరప్పకు, రజకులు ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. ఆయా వర్గాల మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, ప్రజలు పెద్ద పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజులు, గొల్ల, కురుమలు, రజకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దంతాలపల్లిలో ఘనంగా జరిగిన పీఏసీఎస్ చైర్మన్ కుమారుడి వివాహం

**నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్**

**డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువజన నాయకులు నూకల అభినవ్ రెడ్డి**

**దేశ టైమ్స్- దంతాలపల్లి, ఆగస్టు 30:**



మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలో ఆదివారం జరిగిన ఓ వివాహ వేడుక రాజకీయ ప్రముఖుల సమక్షంతో సందడిగా మారింది.మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన ఉమ్మడి నరసింహులపేట పీఏసీఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్ కుమారుడు శ్రీపాల్ గౌడ్ – శ్రీదివ్యల వివాహ మహోత్సవం దంతాలపల్లి కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువజన నాయకులు నూకల అభినవ్ రెడ్డి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం వారు మాట్లాడుతూ నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలం రవీందర్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, మెంచు అశోక్, కొడుపుగంటి హరికృష్ణ, మార్త శ్రీనివాస్, కారుపోతుల రాము గౌడ్, సేను రాజేష్, రామ్ లాల్ తో పాటు పీఏసీఎస్ సభ్యులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉమ్మడి మానాలలో పర్యటించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**రుద్రంగి ఆగస్టు30(దేశ టైమ్స్)**



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని ఉమ్మడి మానాల గ్రామాలలో మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా,ట్రైబల్ వెలిఫేర్ గిరిజన బాలికల గురుకుల పాఠశాల భావన నిర్మాణ పనులను పరిశీలించారు.పాఠశాల భవనంతో పాటు వసతి గృహాల నిర్మాణలు 100శాతం పూర్తి అయ్యాయని అన్నారు.విద్యుత్,రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.బిఆరెస్ ప్రభుత్వంలోనే ఉమ్మడి మానాల అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో,బిఆరెస్ సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
దేశ టైమ్స్
సత్యం కోసం .... సమాజం కోసం

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వలిగొండ, ఆగస్టు 30 (దేశ టైమ్స్):**



మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన రవ్వ సత్యం ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందాడు. మృతునితో 96-97 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న తోటి మిత్రులు పూర్వ విద్యార్థులం ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 53 వేల 500 వందల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి రవికుమార్, ఆవుల స్వామి, బోగారం స్వామి, కందాడి పాండురంగారెడ్డి, లోతుకుంట లక్ష్మణ్, జాడ గణేష్, పల్సశీ వెంకటేశం, పాండాల కుమారస్వామి, దొడ్డి అనిల్ కుమార్, సురుకంటి గణేష్, దామెర నరసింహ చారి, చిలకమ్రి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు,

## కలకోటలో నూతన విద్యుత్ కార్యాలయం ప్రారంభం

**ప్రజలకు విద్యుత్ సేవలు మరింత చేరువ --- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 30 (దేశ టైమ్స్):**



కలకోటలో టీజీఎన్‌పీడీసీఎల్ సెక్షన్‌కు సంబంధించిన నూతన విద్యుత్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం ప్రారంభించారు. నూతన కార్యాలయం అందుబాటులోకి రావడంతో కలకోట పరిసర ప్రాంతాల ప్రజలకు విద్యుత్ సంబంధిత సేవలు మరింత సులభంగా, వేగంగా అందే అవకాశం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు గుర్తించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నూతన సెక్షన్ కార్యాలయం ద్వారా విద్యుత్ కనెక్షన్లు, సరఫరా సమస్యలు, ఫిర్యాదులు తదితర సేవలకు సంబంధించి ప్రజలకు స్థానికంగానే పరిష్కారం లభించనుంది. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ వరంగల్ ఈ. శ్రీనివాసచారి, ఎస్సీ ఖమ్మం బి. శ్రీనివాసరావు, డీఈ మధిర డి.ఈ. శ్రీనివాసరావు, ఏడీఈ బోనకల్ ఆనంద్ కుమార్, ఏఈ కలకోట జి. మోహన్, బోనకల్ ఏఈ టి. మనోహర్, ఎల్ఐ కలకోట జి. నరసింహారెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండో వారంలోనూ తగ్గని 'ఇరుముడి' జోరు... రికార్డు స్థాయిలో టికెట్ల అమ్మకాలు!

మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద తన పట్టును ఏమాత్రం వదలడం లేదు. దర్శకుడు శివ నిర్వాణ రూపొందిం చిన ఈ సినిమా, విడుదలైన రెండో వారంలోకి ప్రవేశించి నా వసూళ్ల పరంగా అదే దూకుడును ప్రదర్శిస్తోంది. కొత్త సినిమాల నుంచి పోటీ ఉన్నప్పటికీ, 'ఇరుముడి' ప్రేక్షకుల ఆదరణను నిలబెట్టుకుంటూ ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ముఖ్యంగా రెండో శనివారం ఈ చిత్రం నమోదు చేసిన టికెట్ అమ్మకాలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. రెండో వారంలోకి అడుగుపెట్టిన తర్వాత కూడా సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. దీనికి నిదర్శనంగా ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో రెండో శనివారం ఒక్కరోజే ఏకంగా 3.76 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. సాధారణంగా రెండో వారంలో సినిమాల జోరు తగ్గుతుంది. కానీ, 'ఇరుముడి' మాత్రం వారాంతం మొదలవగానే మళ్లీ పుంజుకుంది. రెండో వారంలో రోజువారీ టికెట్ల అమ్మకాలను పరిశీలిస్తే, శుక్రవారం (8వ రోజు) 3.34 లక్షల టికెట్లు అమ్ముడవగా, శనివారం (9వ రోజు) ఆ సంఖ్య 3.76 లక్షలకు చేరడం సినిమాపై ఉన్న ఆసక్తిని స్పష్టం చేస్తోంది. వారంలో మిగిలిన రోజులతో పోలిస్తే రెండో శనివారమే అత్యధిక టికెట్లు అమ్ముడవడం విశేషం. తెలుగు రాష్ట్రాల్లోని అనేక కేంద్రాల్లో 'ఇరుముడి' మంచి ఆక్యుపెన్సీతో ప్రదర్శితమవుతోంది. ముఖ్యంగా వీకెండ్స్‌లో కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు వస్తుండటం సినిమాకు మరింత బలాన్నిస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను అధిగమించినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తొలి వారంలో భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా, రెండో వారంలోనూ అదే ఊపును కొనసాగించడం రవితేజ కెరీర్‌కు మరో కలిసొచ్చే అంశం. శనివారం నాటి స్పందనను బట్టి చూస్తే, ఆదివారం కూడా వసూళ్లు భారీ స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 30 (దేశ టైమ్స్):**

దశాబ్దాల పోరాటం అనంతరం సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో ఆదివారం పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పనులను ప్రారంభించారు.

చింతకాని మండలంలో అభివృద్ధి పనులు

చింతకాని మండలం కొదుమూరు ఎస్సీ కాలనీలో రూ.66 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల పనులకు, లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నిర్మించనున్న నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.1.75 కోట్లతో లచ్చగూడెం--నేరడ పీఆర్ రహదారి వరకు, చింతకాని--వందనం ఆర్అండ్‌బీ రహదారి నుంచి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.7 కోట్లతో లచ్చగూడెం--అనంతారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. చింతకాని గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.44 లక్షలతో, నాగిలిగొండ ఎస్సీ కాలనీలో రూ.85 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల పనులకు, నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు రూ.5.25 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు.

బోనకల్ మండలంలో పలు పనులకు శ్రీకారం

బోనకల్ మండలం నారాయణపురం ఎస్సీ కాలనీలో రూ.63 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, ఎస్సీ కాలనీలో రూ.1 కోటితో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. రాయన్నపేట ఎస్సీ కాలనీలో రూ.19 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల పనులకు కూడా శంకుస్థాపన చేశారు. నారాయణపురంలో రూ.80.84 లక్షలతో నిర్మించిన 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల పీఏసీఎస్ గోదాంను, మోటమర్రిలో రూ.24.50 లక్షలతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల పీఏసీఎస్ గోదాంను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అదేవిధంగా కలకోట--రాపల్లి--గన్నవరం--ముసలిమడుగు--లక్ష్మీపురం రహదారిని రూ.57 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 20/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు శంకుస్థాపన చేశారు. బ్రాహ్మణపల్లి--గన్నవరం మీదుగా రాపల్లి వరకు ఉన్న పీడబ్ల్యూడీ రహదారిని రూ.26 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 8/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు కూడా శంకుస్థాపన చేశారు. రాపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి సైతం శంకుస్థాపన చేశారు.

సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలోని 1.06 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం తొలి ఏడాదిలో 70 వేలకు పైగా నియామక పత్రాలను అందజేశామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రైతు భరోసా కింద రికార్డు సమయంలో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సాయాన్ని కేవలం తొమ్మిది రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన వేల కోట్ల రూపాయల బిల్లులను క్లియర్ చేస్తున్నామని చెప్పారు.

విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు

విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా 100 ఇంటిగ్రేటెడ్ గురుకులాలను మంజూరు చేశామని భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని రూ.200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ



విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒకే కుటుంబంలా కలిసి చదువుకునేలా ఈ పాఠశాలలను నిర్మిస్తున్నామని, తద్వారా సామాజిక మార్పుకు నాంది పలుకుతున్నామని అన్నారు. రాష్ట్రంలో మరో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను మంజూరు చేశామని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది పేద విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని తెలిపారు.

రహదారులు, సాగునీరు, వైద్య రంగాలకు భారీ నిధులు

రాష్ట్రంలోని రహదారి నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు రూ.90 వేల కోట్లతో పలు ప్రణాళికలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు మరో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను వేగవంతం చేస్తున్నామని, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన భూసేకరణ కోసం భారీగా నిధులు విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అత్యాధునిక ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నామని, అదనంగా 14 వేల పడకలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు.

మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు

మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను వడ్డీ లేకుండా అందిస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. వడ్డీలేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా పథకం కింద రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఈ పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వ్యతిరేకంగా కొందరు రాజకీయ వ్యక్తులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి వలలో ప్రజలు పడవద్దని డిప్యూటీ సీఎం సూచించారు.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ

2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేసేందుకు బాటలు వేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన జపాన్, కొరియా వంటి దేశాలతో తెలంగాణ పోటీపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రివర్గం, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నారని అన్నారు. రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, విద్యుత్ శాఖ సీఈ అశోక్, ఎస్ఈ శ్రీనివాసచారి, ఆర్అండ్‌బీ ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, సీపీఓ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ శ్రీనివాస్తో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by SAYED PASHA Printed at MUSKAN PRINTERS, H.No. 5-12-391/1/1, Srinivas Colony BTS Nalgonda, Dist. Nalgonda. Pin-508001, Telangana State, Published From: MUSKAN PRINTERS, H.No. 5-12-391/1/1, Srinivas Colony BTS Nalgonda, Dist. Nalgonda. Pin-508001, Telangana State. Editor: SAYED PASHA, RNI No. RNI NO. TEITEL 2010/34557, Cell: 9849758280